క్లుప్తంగా

డీఎంహెచ్ఓకు సన్మానం



నెహ్రూసెంటర్: డీఎంహెచ్ఓ డాక్టర్ అంబరీషను తెలంగాణ డయాగ్నోస్టిక్ అసోసియేషన్ (టీడీఏ) సభ్యులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మద్దెల రమేష్ పటేల్, జిల్లా కార్యవర్గ సభ్యులు రాఘవాచారి, రవి, అశోక్, కిరణ్ పాల్గొన్నారు.

సైనికుల త్యాగాలు వెలకట్టలేనివి



తొర్రూరు: దేశ రక్షణకు పాటుపడే సైనికుల త్యాగాలు వెలకట్టలేనివని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య అన్నారు. మేరా భారత్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని దుబ్బతండాలో ఆర్మీ జవాన్ ధరావత్ భాస్కర్‌ను సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్, రూరల్ అధ్యక్షుడు సురేష్, నాయకులు రాజేష్, రాజ్‌కుమార్, వినయ్‌శర్మ, సంతోష్ పాల్గొన్నారు.

మోకుదెబ్బ జిల్లా కార్యదర్శిగా భద్రసేనాగౌడ్



కురవి: మండలంలోని తట్టుపల్లి గ్రామానికి చెందిన బుడిగె భద్రసేనాగౌడ్‌ను గౌడ జనహక్కుల పోరాట సమితి మోకు దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సంఘం నాయకులు శనివారం నియమించారు.

ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



కేసముద్రం: ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం మండల కేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈమేరకు సంఘం జెండాను ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఎస్.అశోక్‌స్టాలిన్ ఆవిష్కరించాడు. కార్యక్రమంలో సంఘం నాయకులు మంద భాస్కర్, కాసు సాయిచరణ్, చొప్పరి శరత్, సూర్య సారథి, యశ్వంత్, వేణు, నరేష్ పాల్గొన్నారు.

రెండో ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి



నెహ్రూసెంటర్: రెండో ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించి వెంటనే రెగ్యులరైజ్ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట రెండో ఏఎన్ఎంలు వంటవార్పు కార్యక్రమాన్ని నిర్వహించి శనివారం నిరసన తెలిపారు. నిరసనకు కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బి.అజయ్‌సారథిరెడ్డి, రెండో ఏఎన్ఎంలు అశ్విని, సుమలత, రాములమ్మ, స్నేహలత, పార్వతి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో జీవాలు మృతి



కేసముద్రం: మండలంలోని సప్పిడిగుట్టతండా జీపీలో శనివారం బానోతు రాంజీ అనే రైతు, తన రెండు మేకపోతులను మేపేందుకు పంటచేను వైపునకు తీసుకెళ్లాడు. మేత మేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు అక్కడే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మేకలు తాకడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాయి. రెండు మేకపోతుల మృతితో రూ.30వేల నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు తెలిపాడు.

తొర్రూరు రూరల్: మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన బొచ్చు కొమురయ్య అనే గొర్రెల కాపరి గొర్రెలను మేపేందుకు గ్రామ శివారులోని వ్యవసాయ క్షేత్రానికి తీసుకెళ్లాడు. మేత మేసే క్రమంలో గొర్రెలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి. ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వేడుకున్నాడు.

కేసీఆర్‌ది ఆదర్శవంతమైన పాలన

- ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

డోర్నకల్: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన కేసీఆర్ సీఎంగా ఆదర్శవంతమైన పాలన అందించారని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ తెలిపారు. మండలంలోని రావిగూడెం, ముల్కలపల్లి, మల్లాయికుంటతండా, జోగ్యాతండా, బొడ్రాయితండా గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌ను మూడోసారి సీఎంగా, ఏడోసారి ఎమ్మెల్యేగా చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ధరంసోత్ బాలునాయక్, జెడ్పీటీసీ సభ్యురాలు పాడిశెట్టి కమలారామనాథం, మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, బీఆర్ఎస్ అధ్యక్షుడు నున్నా రమణ, తహసీల్దార్ నాగభవాని, ఎంపీడీఓ అపర్ణ, వైస్ ఎంపీపీ తుమ్మ వెంకటరెడ్డి, సర్పంచులు రాంప్రసాద్, పూల్‌సింగ్, తేజావత్ గమ్మిరాజు, ఎంపీటీసీ సభ్యులు నంజాల నాగమణిమధు, డీఈలు మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

ఎమ్మెల్యేకు సన్మానం

చిన్నగూడూరు: గిరిజన తండాలు గ్రామపంచాయతీలుగా, ప్రతి తండాకు పక్కా రోడ్లతో సీఎం కేసీఆర్ హయాంలో తండాలకు మహర్దశ ఏర్పడిందని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మరిపెడ మండలంలోని తావుర్య బాబోజీ తండా నుంచి బాల్యతండాకు, జర్పులతండా నుంచి దంటకుంట తండా వరకు బీటీ రోడ్లు మంజూరు చేసినందుకు హర్షిస్తూ తండావాసులు శనివారం మండలంలోని ఉగ్గంపల్లిలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి సభ్యులు జర్పుల కాలునాయక్, బాల్యతండా ఉపసర్పంచ్ హరి, గ్రామపార్టీ అధ్యక్షుడు బానోత్ పాప, యూత్ అధ్యక్షులు జర్పుల సురేష్, ప్రధాన కార్యదర్శి జర్పుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్ష వాయిదా వేయాలి

మహబూబాబాద్ అర్బన్: రాష్ట్రంలో జరగనున్న గ్రూప్-2 పరీక్ష వాయిదా వేయాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అమర వీరుల స్థూపం వద్ద బీఎస్పీ నాయకులు నిరసన తెలిపారు. ఈసందర్భంగా దార్ల శివరాజ్ మాట్లాడుతూ.. ఒకే నెలలో మూడు పోటీ పరీక్షలు నిర్వహించడం ద్వారా అభ్యర్థులు అయోమయానికి గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ విజయ్‌కాంత్, ప్రధాన కార్యదర్శి ఇసంపల్లి ఉపేందర్, జిల్లా కార్యదర్శి దార ప్రసాద్ రావు, కోశాధికారులు జింక లక్ష్మణ్, చాణిక్య, అసెంబ్లీ కన్వీనర్ సీత సాయి కిరణ్, నాయకులు పాల్గొన్నారు. గ్రూప్-2 అభ్యర్థులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు. పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బోనగిరి మధు, కోశాధికారి మహేష్ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న బీఎస్పీ నాయకులు

అరెస్టులను ఖండించండి

నెహ్రూసెంటర్: రాష్ట్రంలో త్వరలో జరగనున్న గ్రూపు-2 పరీక్షను వాయిదా వేయాలని నిరసన తెలుపుతున్న ప్రొఫెసర్ కోదండరాం, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఇతర నాయకుల అక్రమ అరెస్టులను ఖండించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న, సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి శనివారం అన్నారు. అరెస్టులు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగులు కోరిన మేరకు వాయిదా వేయాలన్నారు.

అరెస్టులతో పోరాటాలను ఆపలేరు

నెల్లికుదురు: అక్రమ అరెస్టులతో న్యాయ పోరాటాలను ఆపలేరని, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను అరెస్టు చేయడం సిగ్గుచేటని బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇస్సంపెల్లి ఉపేందర్ అన్నారు. గ్రూపు-2 పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు.

హామీలను విస్మరించిన ప్రభుత్వం

మహబూబాబాద్ రూరల్: అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్, అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య అన్నారు. పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన అర్బన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ విజయవంతానికి సహకరించిన ప్రజానీకం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేసి, వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామన్నారు. రాహుల్ గాంధీ వరంగల్‌లో పేర్కొన్న మేరకు డిక్లరేషన్‌ను అమలు చేస్తామని



మాట్లాడుతున్న బలరాంనాయక్

తెలిపారు. సెప్టెంబర్ 17న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో నిర్వహించనున్న బహిరంగ సభ సమావేశానికి సోనియాగాంధీ హాజరవుతారని తెలిపారు. సమావేశంలో నూనావత్ రాధ, బానోతు ప్రసాద్, తోట వెంకన్న, యాకూబ్, నూనావత్ రమేష్, కత్తి స్వామి, గుగులోత్ వంశీ, ఎండి రియాజ్, ఇస్లావత్ రమేష్, విజయలక్ష్మి, పిట్టల జగన్, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

అదనపు కట్నం వేధింపులు..

భర్త, అత్త, ఆడబిడ్డపై కేసు నమోదు

గార్ల: అదనపు కట్నం కోసం భార్యను వేధిస్తున్న భర్త, అత్త, ఆడబిడ్డపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బానోత్ వెంకన్న శనివారం తెలిపారు. మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన మణితో అనంతారం గ్రామానికి చెందిన కొత్తపల్లి అరుణ్‌కు 5 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. ఏడాదిన్నర నుంచి అదనపు కట్నం తీసుకురావాలని తరచూ భర్తతో పాటు అత్త, ఆడబిడ్డ వేధిస్తున్నారు. దీంతో గతేడాది మణి పుట్టింటికి వచ్చింది. పలుమార్లు పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ చేసినా భర్తలో మార్పు రాక పోగా కాపురానికి తీసుకెళ్లడం లేదు. విసిగి వేసారిన భార్య మణి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో భర్త, అత్త, ఆడబిడ్డపై ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

గ్రంథపాలకులకు మార్గదర్శి రంగనాథన్



రంగనాథన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్‌రావు, తదితరులు

నెహ్రూసెంటర్: గ్రంథాలయాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ గ్రంథపాలకులకు మార్గదర్శి అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు అన్నారు. గ్రంథపాలక దినోత్సవం, రంగనాథన్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శనివారం నివాళులర్పించారు. అనంతరం గ్రంథాలయ సిబ్బందిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు నిమ్మల శ్రీనివాస్, పెద్ది సైదులు, లైబ్రేరియన్ విజయేందర్, వీరేందర్, భూలక్ష్మి, రవి, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

గార్ల: మండలంలోని వెంకటాపురం తండాలో జిల్లా పరిషత్ నిధులు రూ.5 లక్షల వ్యయంతో నిర్మించే అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం పనులను శనివారం జెడ్పీటీసీ సభ్యురాలు జాటోత్ ఝాన్సీలక్ష్మి ప్రారంభించారు. సర్పంచ్ భూక్యా కమిలీ పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండలంలోని దాట్ల గ్రామంలోని సింగితండా నుంచి నర్సింహులపేట మండలం వంతడుపల గ్రామం వరకు 1.2 కిలోమీటర్ల మేరకు రూ.90లక్షల ఐటీడీఏ నిధులతో బీటీ రోడ్డు పనులను సర్పంచ్ కొమ్మినేని రవీందర్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గున్నెపల్లి సర్పంచ్ గండివెంకటనారాయణ, ఉపసర్పంచ్ బోర యాకయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ పేరాల కాంతరావు, నాయకులు పాల్గొన్నారు.



గార్ల: రోడ్డు పనులు ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు ఝాన్సీలక్ష్మి

నామమాత్రంగా సామాజిక తనిఖీలు



తనిఖీలు చేపడుతున్న బృందం సభ్యులు

పెద్దవంగర: గ్రామీణ ప్రాంతాల్లో వలసలను నివారించి, పేదలకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పనుల్లో తనిఖీలు నామమాత్రంగా సాగాయి. శనివారం ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి వివరాలను వెల్లడించారు. 2020 నవంబర్ 01 నుంచి 2023 మార్చి 31 వరకు తనిఖీలు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో ఈ రెండున్నర ఏళ్లలో రూ. 8.24 కోట్ల ఉపాధి హామీ పథకంలో పనులు జరిగాయి. శుక్రవారం అర్ధరాత్రి వరకు మండల కేంద్రంలోని పాత కేజీబీవీ పాఠశాల్లో గ్రామాల వారిగా నిర్వహించిన సామాజిక తనిఖీల నివేదికలపై బహిరంగా ప్రజావేదిక చేపట్టారు. ఎంపీడీఓ అధ్యక్షతన జరిగిన ఈ తనిఖీలో ఉపాధిహామీలో రూ.6.38, లక్షలు అన్నిగ్రామాల్లో అవకతవకలు జరిగినట్లు అధికారులు ధ్రువీకరించారు. ఉపాధి హామీలో కూలీల్లో మాస్టర్‌లో కొట్టివేతలు, పనికి రానివారికి హాజరు, ఒకరికి బదులుగా మరొకరు పనులకు వచ్చినట్లు రికార్డుల్లో చూపడం, మొక్కల పెంపకంలో తేడాలు, సెగ్రిగేషన్ నిర్మాణం కొలతల్లో పంట కల్లాల్లో తేడాలు వచ్చినట్లు సామాజిక తనిఖీ బృందం నిర్వహించిన సర్వేలో తేలినట్లు అధికారులు పేర్కొన్నారు. రెండు మూడు రోజుల్లో గ్రామాల వారిగా వివరాలను త్వరలో అందజేస్తామని ఎంపీడీఓ తెలిపారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

చిన్నగూడూరు: మండలంలోని ఆకేరువాగు నుంచి అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై సంతోష్ కుమార్ తెలిపిన వివరాలు.. ఆకేరువాగు సమీపంలో అనుమతులు లేకుండా శుక్రవారం సాయంత్రం శనిగపురం గ్రామానికి చెందిన ట్రాక్టర్, శనివారం ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన మరొక ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకుని స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

హైదరాబాద్‌కు తరలిన ఉపాధ్యాయులు

దంతాలపల్లి: మండల కేంద్రం నుంచి టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో తలపెట్టిన సీపీఎస్ సాధన సహకార సభకు శనివారం పీఆర్‌టీయూ నాయకులు భారీగా తరలివెళ్లారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, వెంకన్న, సాయి, తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం: పాత పెన్షన్ విధానాన్ని ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలు చేయాలని కోరుతూ శనివారం నిర్వహించిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి మండలంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. కార్యక్రమంలో శ్రీకాంత్, రవిందర్, భాస్కర్, లక్ష్మి, రవి, బాలాజీ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



బయ్యారం: హైదరాబాద్‌కు వెళ్తున్న ఉపాధ్యాయులు

బీటీ రోడ్లకు నిధులు మంజూరు

కురవి: మండల కేంద్రంలో బీటీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ కృషితో నిధులు మంజూరు అయినట్లు కురవి రైతుబంధు సమితి అధ్యక్షుడు బెడద వీరన్న శనివారం తెలిపారు. కురవి గ్రామ పంచాయతీ నుంచి మొగిలిచర్ల గ్రామం వరకు బీటీ డబుల్ రోడ్డుకు రూ.12కోట్లు, కురవిలోని ముత్యాలమ్మ గుడి నుంచి మొగిలిచర్ల గ్రామ శివారు జగ్యాతండా జీపీ వరకు బీటీ రోడ్డుకు రూ.1.50కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి బజ్జూరి పిచ్చిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

తారు రోడ్డు ధ్వంసం

- అధికార పార్టీ అండదండలతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి
- చోద్యం చూస్తున్న అధికారులు

నెల్లికుదురు: ప్రధాన రహదారి పక్కనే ఉన్న రూ.1.45కోట్లతో నిర్మించిన తారు రోడ్డును ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ధ్వంసం చేసి ప్లాట్లలో కలుపుకున్నాడు. అయినా సంబంధిత అధికారులు చోద్యం చూస్తూ నిమ్మకునీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారని తండావాసులు ఆరోపిస్తున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నెల్లికుదురు మహబూబాబాద్‌కు వెళ్లే ప్రధాన రహదారి సంధ్య తండా సమీపంలోంచి హేమ్లా తండా గ్రామ పంచాయతీ మీదుగా ఆలేరు వరకు మెటల్ రోడ్డు ఉంది. తండా వాసుల సౌకర్యార్థం రెండు సంవత్సరాల క్రితం ఐటీడీఏ నుంచి రూ.1.45కోట్లతో తారు రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఐతే హేమ్లా తండా పరిధిలో సుమారు 14 ఎకరాల్లో నాలా లేకుండా అక్రమంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్లాట్లు చేసి విక్రయించేందుకు సిద్ధం చేశారు. ఇటీవలే ప్లాట్ల మధ్యలోంచి ఐటీడీఏ తారురోడ్డు ఉండడంతో వారికి ఏదో ఇబ్బందిగా ఉందని భావించిన వ్యాపారి ఎలాంటి అనుమతులు లేకుండా తండా వాసులు ఆందోళన చేసినా పట్టించుకోకుండా కొంతమంది తండా వాసులతో కుమ్మక్కై అధికార పార్టీ అండదండలతో రాత్రికి రాత్రే సుమారు 200 మీటర్ల మేర తారు రోడ్డును ధ్వంసం చేశాడు. రోడ్డుకు అటు ఇటు అడ్డుకట్ట వేశారని తండావాసులు ఆందోళన చెందుతున్నారు. మేము బస్సు ఎక్కడానికి వెళ్లాలన్నా ఎటు పోవాలన్నా రోడ్డు ధ్వంసం చేయడంతో నానా అవస్థలు పడుతున్నామని తండావాసులు ఆందోళన చెందుతున్నారు. ఇంత జరుగుతున్న పట్టించుకోకుండా సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో తూగుతున్నారని, 14ఎకరాల్లో కొంత భూమి అసైన్డ్ భూమి ఉందని అధికారులు ఆ దిశగా విచారణ చేపట్టాలని తండావాసులు ఆరోపిస్తున్నారు. ఇదే విషయమై ఐటీడీఏ ఏఈని వివరణ అడిగితే రోడ్డు ధ్వంసం చేసిన విషయం మాదృష్టికి రాలేదు. మా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.



వ్యాపారి ధ్వంసం చేసిన తారు రోడ్డు

సంక్షిప్త సమాచారం

క్షీరాభిషేకం

దంతాలపల్లి: మండలంలోని పెద్దముప్పారం గ్రామం నుంచి రామవరం పాలేరు వాగు వరకు రూ.2.50 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు కావడంపై సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రెడ్యానాయక్ చిత్రపటాలకు శనివారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వరరెడ్డి, మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు, గ్రామ అధ్యక్షుడు గుర్రం యాకయ్య, మండల రైతు సమితి సభ్యులు యాకుబ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థికసాయం

కురవి: తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ విద్యార్థికి రూ.5వేల ఆర్థిక సాయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ బజ్జూరి ఉమాపిచ్చిరెడ్డి అందజేశారు. శనివారం మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలోఉమాపిచ్చిరెడ్డి తన తండ్రి రేగల్ల చంద్రారెడ్డి జ్ఞాపకార్థం అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన కొండబోయిన అరుణ అనే విద్యార్థికి ఆర్థికసాయాన్ని అందజేశాడు.

ఫైలేరియా కిట్లు పంపిణీ

కురవి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఫైలేరియా బాధితులకు (బోధకాలు) ఎంఎండీపీ కిట్లను సర్పంచ్ నూతక్కి పద్మ, ఎంపీటీసీ చిన్నం భాస్కర్‌లు శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యురాలు విరాజిత, మౌనిక, హెచ్‌ఈఓ గౌసుద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

గూడూరు: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన యువకుడైన నాగెల్లి సందీప్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయం తెల్సుకున్న దళితుడైన రిటైర్డ్ టీచర్ నాయిని వెంకటేశ్వర్లు సందీప్ కుటుంబానికి క్వింటా బియ్యం, నగదు అందించారు.

16న సీతారామ జలాలపై సదస్సు

బయ్యారం: బయ్యారం పెద్దచెరువుకు సీతారామ ప్రాజెక్టు జలాలను తీసుకురావాలని కోరుతూ ఈనెల 16న బయ్యారంలో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు నాయకులు శనివారం తెలిపారు. సమావేశంలో అఖిలపక్ష పార్టీల నాయకులు ఐలయ్య, ముసలయ్య, రాజన్న, వెంకటేశ్వర్లు, సైదులు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి



గార్ల: గార్లలోని పుట్టకోట బజారుకు చెందిన శతాధిక వృద్ధురాలు కొత్త అనసూయ (103) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతిచెందారు. మృతురాలికి ముగ్గురు కుమారులు, ఐదుగురు కుమార్తెలు సంతానం.

చోరీ కాకుండా జాగ్రత్తలు పాటించాలి

మహబూబాబాద్ రూరల్: ద్విచక్ర వాహనదారులు తమ వాహనాలు చోరీ కాకుండా జాగ్రత్తలు పాటించాలని మహబూబాబాద్ టౌన్ సీఐ వై.సతీష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాలలో వాహనాలు పార్కింగ్ చేసిన ప్రాంతాలను శనివారం టౌన్ సీఐ సతీష్ పరిశీలించారు. హ్యాండిల్ లాక్ వేసుకోని వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహించి వారికి అప్పగించామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు దీపికరెడ్డి, విజయరాంకుమార్, రామారావు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిజ్ఞ

కేసముద్రం: దేశానికి స్వాతంత్య్రం వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శనివారం కేసముద్రంవిలేజ్‌లోని శ్రీవివేకవర్ధినీ హైస్కూల్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు పాదిల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మేరీ మాటి మేరీ దేశ్ కార్యక్రమంలో భాగంగా మట్టి ప్రమిదలో దీపాలను వెలిగించి విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లభు వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి గాంతి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

రెండు బైక్‌లు ఢీ.. ఇద్దరికి తీవ్రగాయాలు

గార్ల: ఎదురెదురుగా వెళ్తున్న రెండు బైక్‌లు ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలైన సంఘటన శనివారం సీతంపేట గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. గార్ల మండలం సీతంపేట గ్రామానికి చెందిన భూక్యా కృష్ణ గార్లకు బైక్‌పై వస్తున్నారు. ఇల్లందుకు చెందిన కటకం నర్సయ్య భార్యతో కలిసి గార్లలో దహన సంస్కారాలకు బైక్‌పై వచ్చి తిరుగు ప్రయాణంలో ఇల్లందు వెళ్తున్నాడు. ఈక్రమంలో సీతంపేట గ్రామ సమీపంలో మలుపు వద్ద ఎదురెదురుగా రెండు బైక్‌లు ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులకు కాళ్లు విరిగిపోయాయి. తలలకు బలమైన గాయాలై అపస్మారక స్థితిలోకి వెళ్లారు. 108లో మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

తప్పిపోయిన బాలిక అప్పగింత

నెహ్రూసెంటర్: నెల్లికుదురు మండలం ఆలేరుకు చెందిన ఓ బాలిక జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి శనివారం వచ్చింది. ఆస్పత్రిలో అటు ఇటు తిరుగుతుండగా సెక్యూరిటీ గార్డ్ సురేష్ బాలికను ప్రశ్నించగా పొంతనలేని సమాధానం చెప్పడంతోపాటు తనకు ఎవరు లేరని, కడుపునొప్పి వస్తుందని చెప్పడంతో వెంటనే వైద్యుల వద్దకు తీసుకెళ్లి చూపించాడు. బాలిక తల్లిదండ్రుల వివరాలు తెలుసుకుని బాలల సంరక్షణ అధికారులకు 1098, తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం సెక్యూరిటీ గార్డ్ అందించగా వారు ఆస్పత్రికి చేరుకున్నారు. ఆస్పత్రికి చేరుకున్న బాలల సంరక్షణ అధికారులు వివరాలు తెలుసుకుని బాలికను తల్లిదండ్రులకు అప్పగించారు. సదరు బాలిక కడుపునొప్పి వస్తుందని చెప్పడంతో ఆస్పత్రిలో అడ్మిట్ చేసి బాలికకు వైద్యచికిత్స అందజేస్తున్నారు.

రైతుకు పాముకాటు

గార్ల: మండలంలోని చిన్నకిష్టాపురం గ్రామానికి చెందిన రైతు మహేష్ శనివారం పొలంలో పనిచేస్తుండగా పాముకాటు వేసింది. కుటుంబ సభ్యులు వెంటనే గార్ల సీహెచ్‌సీకి తీసుకెళ్లగా డాక్టర్ హనుమంతరావు మహేష్‌కు వైద్యసేవలు అందిస్తున్నాడు. కట్లపాము కాటు వేసినట్లు బాధితుడు పేర్కొన్నాడు.

ఇద్దరి అరెస్టు

కురవి: సీరోలు పోలీస్‌స్టేషన్ పరిధిలోని నూదనపల్లి గ్రామంలో జరిగిన దొంగతనం కేసులో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీరోలు ఎస్సై రమాదేవి శనివారం తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. నూదనపల్లి గ్రామంలో రాంశెట్టి అనిత అనే మహిళకు చెందిన కిరాణం షాపులో శుక్రవారం రాత్రి దొంగతనం జరిగిందని శనివారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దర్యాప్తు చేయగా.. అదేగ్రామానికి చెందిన అప్పాల రజనీకాంత్, వెంపటి వినయ్‌కుమార్ అనే ఇద్దరు యువకులు శుక్రవారం రాత్రి కిరాణం షాపు తలుపు తాళం పగులగొట్టారని తెలిపారు. షాపు విద్యుత్ వైర్‌కట్ చేసి షాపులోకి చొరబడ్డారని ఆమె పేర్కొన్నారు. షాపులో ఉన్న రూ.4,500 నగదును ఎత్తుకెళ్లినట్లు ఎస్సై తెలిపారు. ఇద్దరు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రమాదేవి తెలిపారు.

తపాలా శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న తపాలా శాఖ ఉద్యోగులు

నెహ్రూసెంటర్: ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగా 2.0 కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంటి మీద జాతీయ జెండాను ఎగురవేయాలని తపాలా శాఖ సహాయ పర్యవేక్షకులు ఎల్.సైదానాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన తపాలా కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ద్విచక్రవాహన ర్యాలీ శనివారం నిర్వహించారు. ర్యాలీలో ధరావత్ సంపత్‌నాయక్, ఐపీపీబీ మేనేజర్ పెండ్ర రామచందర్, పోస్ట్‌మాస్టర్ కోట సుధాకర్, సీపీసీ బ్రాంచ్ ఇన్‌చార్జ్ ఆర్.ప్రభాకర్ పాల్గొన్నారు.